జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 18 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 7

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**బోనకల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న

మిగతా 2 లో...





# అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ

## రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



- వ్యవసాయానికి ప్రాముఖ్యత.. రైతుల సంక్షేమానికి వెన్నుదన్ను
- హరిత ఇంధన రాష్ట్రంగా తెలంగాణ
- ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు
- ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం

2 లో..

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



- డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు, సీసీ రోడ్ల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం..
- త్వరగా స్థలాలు గుర్తించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి...
- ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రణాళిక ప్రకారం మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకొని..వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్,

మిగతా 2 లో...

## పేదల సంక్షేమమే ధ్యేయంగా

# ఇందిరమ్మ ప్రభుత్వం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో నివాస స్థలాల పట్టాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి

మిగతా 2 లో...

# కల్లూరులో ఘనంగా 'కోటి భగవద్గీత మహాయజ్ఞం'

- ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు భగవద్గీత ప్రతుల పంపిణీ. నరేష్ కు ఘన సత్కారం



**కల్లూరు, సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి** జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'కోటి భగవద్గీత మహాయజ్ఞం' కార్యక్రమంలో భాగంగా కల్లూరు పట్టణంలో భగవద్గీత ప్రతుల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, విస్తృతంగా జరిగింది. కార్యక్రమానికి శ్రీకారం:కల్లూరు పట్టణంలోని ప్రసిద్ధ స్వయంభు బ్రహ్మ సూత్రం ఉన్న శివాలయంలో కొలువైయున్న మహాగణపతికి తొలి పూజ సమర్పించి ఆయన ఆశీర్వాదం తీసుకొని, అనంతరం మహాదేవునికి తొలి భగవద్గీత సమర్పించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీ కార్యాలయంలో పంపిణీ: కల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్ బానోత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు మరియు స్థానిక కౌన్సిలర్ల సమక్షంలో భగవద్గీత ప్రతులను అందజేశారు. ముఖ్య నాయకులకు అందజేత: బిఆర్ఎస్ పార్టీ సీనియర్

మిగతా 2 లో...

## పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి...)

పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 173 మంది లబ్ధిదారులకు రూ. 50.86 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లెపల్లి గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లు, మునిగేపల్లి గ్రామంలో 12 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ని మంత్రి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు.వైద్యాన్నే కాకుండా పేద పిల్లలకు ప్రైవేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ రంగంలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడత కింద 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం రూ. 1,100 కోట్లు వెచ్చించిందని, ప్రజాధనం వృథా కాకుండా పేదలకు ఇళ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో పేదల కోసం సేకరించి, ఆ తర్వాత ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఆక్రమణల నుంచి విడిపించిన స్థలాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లి లో రూ. 220 లక్షల వ్యయంతో మెడిదేపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి బీరోల్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను గురువారం మధిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, నాణ్యత లోపాలు లేకుండా నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరిసత్యనారాయణరెడ్డి, ఎరుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ కంచర్ల వెంకటనరసయ్య, సెక్రటరీ సగుర్తి వెంకటనారాయణ, క్లస్టర్ ఇన్చార్జిలు యన్నం పిచ్చిరెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి, గుడేటి బాబురావు, నందిగం సందీప్, బుచ్చిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ సంపసాల రామకృష్ణ మధిర పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉద్దండయ్య పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి...)



సీసీ రోడ్లు, స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి.. అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జంక్షన్ల మధ్య ప్రధాన రోడ్ల విస్తరణ, జాతీయ రహదారి అనుసంధానంతో డబుల్ లైన్ రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేందుకు అత్యాధునిక సమన్వయ కార్యాలయ పురోగతిపై, నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ల పురోగతిపై చర్చించారు.ఈ సమావేశంలో...:మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తెలంగాణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ.343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు. రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 2.49 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా తెలంగాణను హరిత ఇంధన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం,పాలేరు లింక్ కాలువ,మున్నేరు–పాలేరు లింక్ కాలువ,జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు.జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో తొలి దశలో 16,597 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 491.8 కోట్ల ఆర్థిక సాయం అందించామన్నారు. అలాగే పేదలకు ప్రతి నెలా ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. టీ–ఐపాస్,పీఎమ్ఈజీపీ ద్వారా రూ. 577 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించి యువతకు నైపుణ్య శిక్షణ,ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంక్షేమం,అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ జెడ్పీహెచ్ ఎస్, పందిళ్లపల్లి విద్యార్థినులు ప్రదర్శించిన ప్రజాపాలన పాట,ఎంజేపీటీబిసి,డబ్ల్యూఆర్జేసి,లంకపల్లి, దానవాయిగూడెం విద్యార్థినులు ప్రదర్శించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పాట, టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్, జేసి టేకులపల్లి విద్యార్థులు ప్రదర్శించిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా పాటపై నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.తెలంగాణ అమరవీరులు జర్పుల సురేష్, మీనా వేణు,వెంపడి రామకృష్ణ, ఎస్కే.మహమూద్ పాషా, యన్మందుల వేణుగోపాల్ ల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ,ఉద్యానవన, డిఆర్డిఎ,సంక్షేమం,వైద్య ఆరోగ్య, అటవీ,విద్యా,ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ సంక్షేమం,విద్యుత్,సైబర్ నేరాలు, టిజిఆర్టీసీ, పౌరసరఫరాలు, మోడల్ స్కూల్స్ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాళ్లను డిప్యూటీ సిఎం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్,ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరులో ఘనంగా 'కోటి భగవద్గీత మహాయజ్ఞం'

(మొదటి పేజీ తరువాయి...)

నాయకులు, మాజీ జెడ్పీటీసీ లక్కనేని రఘుని కలసి భగవద్గీత ప్రతిని బహుకరించారు. ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా: భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ మరియు పార్టీ నాయకుల సమక్షంలో భగవద్గీత పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెవుల నరేష్ మాట్లాడుతూ "ప్రతి హిందువుకు భగవద్గీత అందించడమే మా ముఖ్య లక్ష్యం. సనాతన ధర్మాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. రాబోయే రోజుల్లో జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ప్రత్యేక వాహనాలను సిద్ధం చేస్తున్నాం. సనాతన ధర్మ



పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తాం" అని అన్నారు. నరేష్‌కి ఘన సత్కారం: కోటి భగవద్గీత మహాయజ్ఞం లాంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని బిజెపి కల్లూరు మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ, వివిధ హిందూ సంఘాల నాయకులు మరియు బిజెపి ప్రతినిధులు కొనియాడారు. ఈ సందర్భంగా జై హనుమాన్ సేవా ట్రస్ట్ చైర్మన్ చెవుల నరేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# రాధికా స్కిన్ హాస్పిటల్ లో అందుబాటులోకి ఆధునిక హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వైద్య సేవలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జుట్టు రాలడం, బట్టతల సమస్యతో బాధపడుతున్న బాధ్యుల కోసం రాధికా స్కిన్ హాస్పిటల్ అత్యంత ఆధునిక హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానంలో వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చింది. సహజమైన, శాశ్వతమైన జుట్టు పునరుద్ధరణ కోసం ఈ చికిత్స అందించబడుతోంది. చికిత్సలోని ముఖ్య విశేషాలు, తక్కువ నొప్పులు, చికిత్సా సమయంలో నొప్పి చాలా తక్కువగా ఉంటుంది. ఎటువంటి మచ్చలు ఉండవు, శాశ్వత మచ్చలు పడే అవకాశం ఉండదు. త్వరిత కోలుకోలు చికిత్స తర్వాత త్వరగా కోలుకోవచ్చు. సహజ సిద్ధమైన ఫలితాలు : చూసేందుకు ఎంతో సహజమైన జుట్టు




రూపాన్ని అందిస్తుంది. అందుబాటు ధరలు: గ్రాఫ్ట్‌కు కేవలం రూ. 60 మాత్రమే. బట్టతల సమస్య నుండి విముక్తి పొంది మీ జుట్టును, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడానికి రాధికా స్కిన్ హాస్పిటల్‌ను సంప్రదించవచ్చు. మరిన్ని వివరాలు, సంప్రదింపుల కోసం ఫోన్ నంబర్ 9177377248 నందు సంప్రదించగలరు.



# రైతాంగ సాయుధ పోరాట చరిత్ర మరువలేనిది

- **సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు**



**బోనకల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. మండల పరిధి లోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏడుగురు అమరవీరుల స్థూపానికి మడిపల్లి గోపాలరావు, నాయకులు ఏడు నూతల లక్ష్మణరావు సర్పంచ్ మందా కరుణ, ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ... వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర మరువలేనిది అన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన ఈ పోరాటం దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించింది అన్నారు. ఈ పోరాటంలో ప్రధానంగా గోవిందాపురం ఎల్ గ్రామం నుంచి ఎంతో మంది వీరులు పాల్గొని తమ ప్రాణాలను అర్పించారన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మార్గదర్శకంగా బోనకల్ మండలం నిలిచిందన్నారు. ఈ మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలంగాణ పోరాటంలో వీరులు పాల్గొని తమ ప్రాణాలను అర్పించారన్నారు. నిజాం నవాబును గడగడలాడించిన చరిత్ర బోనకల్ మండలానికి దక్కింది అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో సిపిఎం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో మరిన్ని ఉద్యమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నికరంగా నిరంతరం పోరాటాలు చేస్తున్నది సిపిఎం మాత్రమే అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని కమిషన్ నియోజకవర్గంగా మార్చారని విమర్శించారు. చట్ట సభలు ప్రజా సమస్యల కోసం ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి కేవలం ఉచిత బస్సు మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల అమల కోసం సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి పాటుపడకుండా రైతులను ఇబ్బందులకు గురి చేసే యూరియా యాప్ ను తీసుకువచ్చింది అన్నారు. ఈ యూరియా యాప్ని వెంటనే రద్దు చేయాలని అయిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రావు, తమ్మారపు లక్ష్మణరావు, నల్లమోతు వాణి, నల్లమోతు నాగేశ్వరరావు, కళ్యాణపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే రక్తహీనత నివారించవచ్చు సూపర్వైజర్ మహాలక్ష్మి



**సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజా జ్యోతి )**పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల, రక్తహీనతను నివారించవచ్చని ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి అన్నారు. 9వ పోషణ మాసం,పోషకాహార మాసోస్తవంలో భాగంగా, గురువారం మండల పరిధిలోని రామానగరం గ్రామపంచాయతీ లో గల అంగన్వాడీ సెంటర్లో పోషకాహార మాస ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరైనారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాల దాటిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేపించి, గర్భిణీలకు శ్రీమంతం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీగా మొదలైన దగ్గర్నుంచి, అంగన్వాడి సెంటర్లో నమోదు చేసుకున్న తర్వాత,సెంటర్లో పెట్టే పోషకాహార భోజనం పప్పు, ఆకు కూరలు, గుడ్డు, పాలు తీసుకోవడం వలన రక్తహీనత రాకుండా ఉంటుందని, సుఖ ప్రసవం జరుగుతుందని గర్భిణీలకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని,బాల్య వివాహాలపై అవగాహన, తల్లిదండ్రులు లేని పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైద్య సిబ్బంది పద్మావతి శారారాణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రత ప్రధాన కర్తవ్యం అని, పరిశుభ్రతతోనే వ్యాధుల దూరం చేసుకోవచ్చని, గర్భిణీలు బాలింతలు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించుకొని, ఆరోగ్యంగా ఉండాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు. అనంతరం పోషకాహారంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది బాబు చంద్రమోహన్ ఆయాలు ఆశలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో గురువారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మార్వో వి. వెంకటేశ్వర్లు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బి. పద్మ, ఎంఈఓ కార్యాలయంలో డీ.జయరాజు, ఇందిరాక్రాంతి పథకం కార్యాలయంలో ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు దుగ్గినేని శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై బైరు గోపి, మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితంతో సాధించుకున్న తెలంగాణను నేడు మనమందరం ప్రజాపాలన దినోత్సవం గా నిర్వహించుకుంటున్నాం. ఆనాటి త్యాగమూర్తుల ఫలితమే నేటి తెలంగాణని వారు పేర్కొన్నారు.

## కిలారి అప్పారావు కు మాతృవియోగం



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం మాదారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కిలారి అప్పారావు మాతృమూర్తి కిలారి సుశీల వృద్ధాప్యంతో గురువారం మరణించారు, ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ తో పాటు పలువురు మృతురాలిపార్థివదేహాన్ని సందర్శించి పూలమాలతో నీవాళ్ళు అర్పించారు, కుటుంబ సభ్యులకు పరామర్శించి, ధైర్యంగా ఉండాలని కోరారు, వారి తోపాటు నీవాళ్ళు అర్పించిన వారిలోమాదారం మాజీ సర్పంచ్ నరేష్, నాయకులు గుగులోత్ భీముడు నాయక్, గుడిపూడి తిరుమల రావు, కడియాల సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకురాలు, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలను సాధించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:**ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలను నూరు శాతం సాధించాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. మండలం లోని రాయగూడెం లో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేట్ కు దీటు గా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట్ల నాగేశ్వరరావు. ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమకుమార్, ఇరగదిండ్ల నాగరాజు, కాళంగి వీరబాబు, మేకల మాధవి, తీగ హనుమంతరావు, లింగన్న, బోయిన కొండలు, డేగల వేణు, ఆయా 'పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు భూములు పంచిన ఘన చరిత్ర సిపిఎం పార్టీదే



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** నిజాం పాలన పైన భూ స్వామ్య దోపిడీ వ్యవస్థ పైన అలుపెరుగని పోరాటం చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ వారోత్సవాలు జరుపుకుంటున్నామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి,చాకలి ఐలమ్మ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేమిడిచర్ల గ్రామంలో రమణబీడు భూములను పేద ప్రజలకు పంచాలని ఎర్రజెండా ఆధ్వర్యంలో పలు పోరాటాలు చేసి సిపిఎం నాయకులు జైలు జీవితం జీవించారని గుర్తు చేశారు.ఆనాటి పోరాటాల ఫలితంగా అప్పటి మధిర నియోజకవర్గ సిపిఎం పార్టీ శాసనసభ్యులు బోడేపూడి వెంకటేశ్వరరావు కట్టా వెంకటనరసయ్య నాయకత్వంలో సుమారు 200 ఎకరాలు పైబడి 500 మంది పేద ప్రజలకు రమణ బీడు భూములను పంచిన ఘన చరిత్ర సిపిఎం పార్టీదని అన్నారు. ఈనాడు కొన్ని పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటాలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీ కార్యకర్తలు వాటిని తిప్పి కొట్టాలని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లగడపాటి అప్పారావు నాగులవంచ వెంకట్రామయ్య, కొండపాటి శివయ్య గురవయ్య వెంకటేశ్వరరావు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ సర్దార్ జమలాపురం కేశవరావు మరియు మండపాటి రామచంద్ర రావు గార్ల స్మారక చిహ్నాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు జెండాను ఆవిష్కరించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శులు కొమ్మినేని కృష్ణారావు పుప్పాల చంద్రమౌళి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి కత్తి రవి మండల ఉపాధ్యక్షులు రావిరాల అచ్చారావు కాలసాని రాంబాబు మండల నాయకులు కాలసాని రాంబాబు (పెద్ద ) ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కన్నా రామకృష్ణ ఎర్రుపాలెం బూత్ ధ్యక్షలు మిర్యాల వెంకటేశ్వరరావు కొత్తపాలెం గ్రామ బూత్ అధ్యక్షుడు కే ధర్మారావు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు వి లక్ష్మి బుచ్చిరెడ్డిపాలెం బూత్ అధ్యక్షుడు వి శ్రీనివాసరావు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలు పాటించాలి

- నిమజ్జనం రోజున డీజేలకు ఎలాంటి అనుమతి లేదు..
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు:ఎస్ఐ జగదీష్.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** తిరుమలాయపాలెం మండలంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల నిర్వాహక కమిటీలు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ కూచిపూడి జగదీష్ విజ్ఞప్తి చేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే నిమజ్జనం కార్యక్రమాన్ని ప్ర శాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.నిమజ్జనం చివరి రోజు ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని ఎస్ఐ స్పష్టం చేశారు. మండపాల నిర్వాహకులు,కమిటీ సభ్యులు డీజేలను ఏర్పాటు చేయడం లేదా నిమజ్జనం ఊరేగింపులో వినియోగించడం చేయరాదని సూచించారు. పోలీసుల అనుమతులు, సూచనలు లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని తెలిపారు.గణేష్‌మండపాల వద్ద భక్తులు,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం సందర్భంగా పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.పోలీసులు సూచించిన నిబంధనలను మండపాల నిర్వాహక కమిటీలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ హెచ్చరించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి

- సర్పంచ్ బానోతు జ్యోతి కొండ
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ చేసిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



**బోనకల్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులను గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులను అందజేసి, వారి విద్యాభ్యాసం గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనను అలవర్చుకుని చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ మాజీ చైర్మన్ గుగులోతు నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విజయలక్ష్మి, మంజూష, వెంకటలక్ష్మి, త్రివేణి, మరియమ్మ, రమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- * జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ బానోతు జ్యోతి
- * ప్రజలంతా ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలి
- * ఉప సర్పంచ్ బానోత్ కొండ



**బోనకల్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి )** :బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను స్మరించుకుంటూ, స్వేచ్ఛా సమాజ నిర్మాణం కోసం నాటి పోరాట యోధులు చేసిన త్యాగాలను కొనియాడారు. ఉప సర్పంచ్ బానోతు కొండా మాట్లాడుతూ... ప్రజలంతా ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోత్ కొండ, పంచాయతీ పాలకవర్గ సభ్యు లు యార్లగడ్డ కుమారి, పోటు వెంకటేశ్వర్లు, మరీదు శేషు, షేక్ మీరా సాహెబ్, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులు మోర్ల శ్రీను, యార్లగడ్డ రమేష్, తెలుగుదేశం నాయకులు నందమూరి సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బండి వెంకటేశ్వర్లు, మధిర నియోజకవర్గ గాంధీ పదం కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు , పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంస్థతో రైతులకు లాభదాయకం

- సొసైటీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:** రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్.పీ.వో) తో రైతులకు అనేక లాభదాయక ప్రయోజనాలు లభిస్తాయని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంను పురస్కరించుకొని సొసైటీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఎగరవేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారులసంస్థ ద్వారా రైతులకు అవసరమైన పరికరాలు, ఎరువులు, పురుగుమందులు ఉంచవచ్చన్నారు. రైతు ఉత్పత్తులకు మంచి ధర కల్పించటానికి అవసరమైన నిల్వకేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉందనితెలిపారు. రూ.2వేలు వాటాధానం చెల్లించి ఎఫ్.పీ.వో లో సభ్యులుగా చేరాలనికోరారు. చేరిన సభ్యుడికి రూ.4వేల విలువైన వాటా ధనం సర్టిఫికెట్ అందజేయటం జరుగుతుందన్నారు. సొసైటీ రుణాలు తీసుకున్న రైతులు వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకోని వడ్డీ రాయితీ పొందాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సంఘ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, పాలకవర్గ సభ్యులు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, కొత్తూరు రామారావు, దేగల ఉపేందర్, వడ్డే ఆదిలక్ష్మి, మధ్యాహ్నపు శ్రీను, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఎంవీ.పాలెం మాజీ సర్పంచ్

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మండలంలోని ఎంవీ.పాలెం మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు తుమ్మల సురేష్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై.. కాంగ్రెస్ గూటికి చేరారు. గురువారం కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో.. తుమ్మల సురేష్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి.. మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. ప్రధానంగా తన గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ..అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన, మంత్రి పొంగులేటి సారథ్యం నచ్చి కాంగ్రెస్ లో చేరినట్లు ఈ సందర్భంగా తుమ్మల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సర్పంచ్ లు పాపా నాయక్, అంబేద్కర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పోషణ మాసం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

- సిడిపిఓ ఉమా.



**కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి :** సింగరేణి మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు గురువారం పోషణ మాసం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి సీడీపీఓ ఉమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల నివారణ, బాలల రక్షణ, చైల్డ్ హెల్ప్‌లైన్ తదితర అంశాలపై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ పోషకవిలువలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వ ల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు.అలాగే బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాలల హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని, అవసరమైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మంచి కమ్యూనికేషన్, సానుకూల ఆలోచనా విధానం, క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించుకోవడం ద్వారా పర్సనాలిటీ సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దార సావిత్రి, సూపర్వైజర్లు విజయలక్ష్మి, వరలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**ఎర్రుపాలెం: ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం ప్రజాపాలన ప్రాధాన్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రవికుమార్ శిరీష ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది జిపిఓ లు వివిధ హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఏఐకెఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్
- రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్




**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** నల్లగొండ జిల్లాలో జరిగే ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రం లోని పద్మ రెడ్డి భవనంలో బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతుల సమస్యల పైన, రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ రంగాన్ని రంగాన్ని కాపాడాలని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర ఉన్న సంఘం అని గుర్తించారు. అలాగే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక సందర్భాలలో కలెక్టరేట్ కార్యాలయం ముందు గళమెత్తిన సంఘం తెలంగాణ రైతు సంఘం అని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్రనల్లో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వాల మెడలు వంచి రైతాంగ హక్కుల హక్కులకై పోరాటాలు నిర్వహించి, రైతాంగ సమస్యల పరిష్కారమే జయంగా అనేక పోరాటం నిర్వహించిన సంఘం రైతు సంఘం అన్నారు. ఏ ఐ కె ఎస్ జాతీయ మహాసభలు నల్గొండలో జరుగుతున్నందున పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం , పాలేరు డివిజన్ తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, తిరుమలాయపాలెం అధ్యక్ష కార్యదర్శులు తూళ్ళూరి నాగేశ్వరరావు, బింగి రమేష్,, రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రతాప్లేని వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్,చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్ రావు, డివిజన్ నాయకులు తిరుపతి రావు, కోట ఉపేందర్ రెడ్డి, నువ్వుల నాగేశ్వరరావు, ఉడుగు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల త్యాగ ఫలితమే విలీనం

- శరణు కోరిన వారు మాట్లాడేందుకు అర్హులా
- తెలంగాణ పోరాట వారోత్సవ ముగింపు సభలో బాగం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కమ్యూనిస్టుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని దీనిని వక్రీకరించేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నైజాం నవాబ్కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా –మాట్లడని వారు శరణుచొచ్చి దయా దక్షిణ్యాల మీద బతికిన వారు తెలంగాణ త్యాగాల గురించి మాట్లాడేందుకు అర్హులా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన వారోత్సవ ముగింపు సభ నిర్వహించారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బాగం హేమంతరావు పార్టీ కార్యాలయంపై అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు.అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ యావత్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నిజాం రాజు స్వతంత్రుడిగా ప్రకటించుకుని పాలన సాగిస్తున్నప్పుడు కమ్యూనిస్టులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు.నాలుగున్నర వేల మంది అమరుల రక్తతర్పణ తర్వాత తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని ఆయన తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం కేవలం నిజాం రాజును గద్దె కూల్చడంతోనే ముగియలేదని ఆయన తెలిపారు. లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడం జరిగిందని తెలంగాణ ప్రజల జీవన గతిలో మార్పు –తెచ్చిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. 78 సంవత్సరాల తర్వాత భారతదేశంలో ఇంచుమించుగా నిజాం రాజుల నాటి నిర్బంధాలు అమలవుతున్నాయని అప్పుడు ప్రత్యక్షంగా ఇప్పుడు పరోక్షంగా ప్రజలపైన నిర్బంధకాండ అమలవుతుందన్నారు. అప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయమే ప్రధానంగా ఉన్నప్పుడు వ్యవసాయ భూమి కొందరి చేతుల్లో కేంద్రీకృతమైందని ఇప్పుడు కూడా అదే తరహాలో –సంపద తీరు మారిన తర్వాత కొందరి చేతుల్లో పోగుపడుతుందని ఆయన తెలిపారు. అప్పుడు ప్రశ్నించేవారిని హింసించే వారని ఇప్పుడు ప్రశ్నించే వారిని జైళ్లలో బంధిస్తున్నారని కనీసం కారణాలు కూడా తెలపడం లేదని హేమంతరావు తెలిపారు.అప్పుడైనా ఇప్పుడైనా ప్రజల –పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనన్నారు. రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను మరింత విస్తృత పర్చాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ యోధులను స్మరిస్తూ వారి చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేయడమే మన లక్ష్యం కావాలన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### భారీగా తరలిన సిపిఐ శ్రేణులు

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభకు ఖమ్మం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లారు.వందలాది మంది సిపిఐ కార్యకర్తలు గురువారం సిపిఐ కార్యాలయంకు చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన బహిరంగ సభకు తరలి వెళ్లారు.

# అప్పలనరసింహాపురంలో జగ్గయ్యపేట పోలీసులు విచారణ

- కన్నీటి పర్యంతమైన అప్పలనరసింహాపురం
- వేలాది మంది నడుమ శ్రీనివాస్, లాస్య అంత్యక్రియలు

**నేలకొండపల్లి,ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా అప్పలనరసింహాపురం లో శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్న తండ్రి, కూతురు మృతదేహాలను వేలాది మంది నడుమ శోకసముద్రం లో అంత్యక్రియలు నిర్వహించారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన పుసులూరి శ్రీనివాస్–లీలా దంపతులకు కుమార్తె లాస్య, కుమారుడు నిఖిల్ ఉన్నారు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తారు. గ్రామంలో తనకున్న పది ఎకరాలు సాగు తో పాటు, ముదిగొండ మండలం లోని పెద్ద మండవ లో 10 ఎకరాలు. ఏపీ లోని గండ్రాయిలో మరో 10 ఎకరాలు కౌలు కు తీసుకుని సాగు. చేస్తున్నాడు. ఇటీవల పొలం కు పెద్ద ఎత్తున పెటుబడులు పెటాడు. కానీ పొలాలకు చీడపీడలు, సరిపడ నీరు అందక మనోవేధన కు గురైయ్యాడు. సాగు కోసం దాదాపు రూ.15 లక్షల వరకు అప్పులు చేశాడు. తాను ఆత్మహత్య కు పాల్పడాలని నిర్ణయించుకున్నాడు. వినాయకచవితి పండగ కోసం ఇంటికి వచ్చిన లాస్య ను బైక్ పై తీసుకెళ్లాడు...స్కూల్ లో ఉన్న నిఖిల్ వద్దకు వెళ్లి ఇంటి వద్ద పని ఉందని చెప్పి...బయటకు తీసుకోచ్చి కోదాడ లో పానీపూరి తినిపించాడు. పథకం ప్రకారమే కలుపు మందు డబ్బా, దమ్సఫ్ బాటిల్ ను కొనుగోలు చేసి సిద్ధంచేసుకున్నాడు. గండ్రాయి లో కౌలు కు చేస్తున్న పొలం వద్ద కు వెళ్లి తొలుత శ్రీనివాస్ తాగి...ఆ తరువాత లాస్య కు తాగించాడు. నిఖిల్ కొద్దిగా తాగగానే.. ఘాటు గా ఉండటంతో తాను తాగలేనని చెప్పి పారబోశాడు. మందు తాగిన విషయం ను శ్రీనివాస్ బావమరిది కి ఫోన్ ద్వారా చెప్పి స్విఛాఫ్ చేశాడు. ఎట్టకేలకు ఘటనా స్థలం ను గుర్తించారు. అప్పటికే శ్రీనివాస్, లాస్య లు స్పృహ తప్పిపడిపోయారు. ముగ్గురు ను గండ్రాయి హస్పిటల్ కు తీసుకెళ్లి ప్రధమ చికిత్స చేయించారు. అనంతరం ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ తండ్రి, కూతురు మృతి చెందారు. తండ్రి, కూతురు మృతదేహాలకు అంత్యక్రియలు వేలాది మంది నడుమ.. శోకసముద్రంలో నిర్వహించారు. ఈ ఘటన పై జగ్గయ్యపేట పోలీసులు గ్రామంలో విచారణ నిర వ్రహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నూరు శాతం ఫలితాలను సాధించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలను నూరు శాతం సాధించాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. మండలం లోని రాయగూడెం లో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేట్ కు దీటు గా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట్ల నాగేశ్వరరావు. ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమకుమార్, ఇరగదిండ్ల నాగరాజు, కాళంగి వీరబాబు, మేకల మాధవి, తీగ హనుమంతరావు, లింగన్న, బోయిన కొండలు, దేగల వేణు, ఆయా 'పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హాయంలోనే దేశం అభివృద్ధి

- బీజేపీ రాష్ట్ర నాయకులు చావా కిరణ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కిసాన్మోరా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా కిరణ్ పేర్కొన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో గురువారం మోడీ పుట్టిన రోజు సందర్భంగా వరి పోలాలలో మోడీ చిత్ర పటం కు పాలాభిషేకం చేశారు. దేవాలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. దేశంలో వ్యవసాయం రంగం ను అభివృద్ధి వైపు పయనించేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. వివిధ రంగాలలో సాంకేతిక విప్లవం ను సాధించారని అన్నారు. దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లింగనబోయిన వెంకటేశ్వర్లు.. బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, షేక్ షర్ఫుద్దీన్, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన వెంకటరమణ, సూరేపల్లి అనసూర్య, తుపాకుల సంజన, మురళీకృష్ణ, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదతో ఆర్థిక స్వాలంభన సాధించాలి

- జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :** పశు సంపదతో రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని రాయగూడెం లో గోపాలమిత్ర ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిభిరం ను నిర్వహించారు. పశువులకు నట్టల నివారణ మందు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతులు పాడి పరిశ్రమ ను పెంపోందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని సూచించారు. మేలు జాతి పశువుల ద్వారా రైతులు ఆర్థికంగా నిలబడతారని అన్నారు. పశు వైద్యుల సలహాల మేరకు జీవాల పెంపకం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు, 'సర్పంచ్ బోయిన వేణు, ఉపసర్పంచ్ సూరేపల్లి ప్రేమ్కుమార్, ఇరగదిండ్ల నాగరాజు, కాళంగి వీరబాబు, మేకల మాధవి, తీగ హనుమంతరావు, లింగన్న, బోయిన కొండలు, దేగల వేణు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే

- పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బూట్లు పంపిణీ



**పాలేరు ఆర్ సి సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే నాణ్యమైన, ప్రామాణికమైన విద్య లభిస్తుందని గ్రామ సర్పంచ్ సతీష్ కుమార్ ఉద్బోధించారు. ప్రాథమికోన్నత పాఠశాల జుజ్జుల్ రావు పేట లో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు తో పాటు గ్రామ సర్పంచ్ పాల్గొని సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తుందని వక్తలు స్పష్టం చేశారు. నాణ్యమైన ఏకరూప దుస్తులను ఇవ్వడం, పుస్తకాలను అందజేయడం విద్యార్థులకు అవసరమైన బూట్లను కూడా అందజేస్తున్నారు. రుచికరమైన పౌష్టికాహారాన్ని మధ్యాహ్న భోజన రూపంలో విద్యార్థులకు చేరువ చేశారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

**విద్యార్థుల అభివృద్ధి ఏకైక లక్ష్యం....**

గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులను విద్యావంతములుగా తీర్చిదిద్దాలని సంకల్పంతోనే ప్రభుత్వం పాఠశాల విద్యలో అనేక మార్పులు తీసుకొచ్చిందని స్థానిక సర్పంచ్ సతీష్ సూచించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడం, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం లక్ష్యాలుగా జజ్జులరావు పేట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాబోధన సాగుతుంద నిఆ య న అ భిన oదిం చారు. ఈకార్యక్రమంలోజుజ్జులరావు పేట గ్రామ సర్పంచ్ సతీష్, ఉపసర్పంచ్ గంగాభవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఎ.ఎ.పి.సీ చైర్మన్ నాగలక్ష్మి ,రమాదేవి, ఎ.పీ.మ్ శ్రీనివాస్ రావు, సీ.సీ సుధాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మధిర మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య విలువలు, ప్రజా పాలన యొక్క ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్ మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ గౌరవ వార్డు కౌన్సిలర్లు, డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు అవసరం

- గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి.



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని బోదులబండ లో గురువారం మండల స్థాయి క్రీడలను నిర్వహించారు. పీఎంఆర్ ట్రస్టు వారి సహకారంతో ఏర్పాటు చేసిన క్రీడలను ఎంపీడీఓ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సాహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు రసవత్తరంగా "సాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....విద్యార్థి దశ నుంచే క్రీడలు నేర్చుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలకు కూడ, ప్రత్యేక సమయం ను కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సర్పంచ్ కట్టెకోల నాగార్జున, క్రీడల ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.రామకృష్ణ, కన్వీనర్ నిర్మలకుమారి, యూత్ ప్రతినిధి అనంతు నాగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువ కలిగిన ఆహారం పిల్లలు, గర్భిణీలు బాలింతలు తీసుకోవాలి

- సత్తుపల్లి ప్రాజెక్టు సి డీ పి ఒ -సత్యవతి



**వేంసూరు, సెప్టెంబర్ ప్రజాజ్యోతి** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల కుంచపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని కుంచపర్తి–2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.బీరాపల్లి సెక్టార్ సూపర్ వైజర్ ఇజ్జిగాని గంగాజలం పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ నెల్లూరు స్పందన రాకేష్ సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. పోషక విలువలు కోల్పోకుండా ఆహారాన్ని వండే విధానం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారంపై ఐసిడిఎస్ సత్తుపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ బి.సత్యవతి అవగాహన కల్పించారు. నలుగురు గర్భిణీలకు సీమంతం, నలుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో: ప్రధానోపాధ్యాయులు లాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు ఐ.చిన్న వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడీ సిబ్బంది రత్నకుమారి, వాణి, ఆయాలు కనకమ్మ, సుజన, గ్రామ పెద్దలు, తల్లులు పాల్గొన్నారు.

## సేవకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

- మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన డాక్టర్ గొల్లమందల నోవా



**కల్లూరు, సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి** అనారోగ్యంతో మృతి చెందిన క్రీస్తు సంఘ సేవకుని కుటుంబానికి వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డాక్టర్ గొల్లమందల నోవా ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన క్రీస్తు సంఘ సహోదరుడు నల్లగట్ల హానోకు (చిన్న రోశయ్య) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నిర్వహించిన ఆయన జ్ఞాపకార్థ కూడిక కార్యక్రమంలో డాక్టర్ గొల్లమందల నోవా పాల్గొని హానోకు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న ఆయన, కుటుంబానికి తనవంతు అండగా నిలిచేందుకు కెసిఎంబిఐ ద్వారా హానోకు సతీమణి నల్లగట్ల రోషమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. సేవకుని కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డిప్యూటీ డైరెక్టర్ ఇస్నేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయినాల శ్రీనివాసరావు, సహోదరులు నల్లగట్ల ఆనందయ్య, ఎం యాకోబు, మన్నెం సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

## సుబ్లేడులో సందడిగా సుమన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- సుమన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి
- రాష్ట్ర నాయకులు రామసాయం నరేష్ రెడ్డి అభినందనలు

**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17:** కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంగబత్తుల సుమన్ రెడ్డి జన్మదిన వేడుకలు తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.సుమన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాల్లో ఆయన మరింత చురుగ్గా ముందుకు సాగాలని కోరుకున్నారు.ఇదిలా ఉండగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంగబత్తుల సుమన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేపించరు తినిపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసాయం నరేష్ రెడ్డి కూడా సుమన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అ భిన oదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సుమన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంచుకుంటూ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.





## కందుకూరులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**వేంసూరు సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి** కందుకూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ. వేంసూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గొర్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాల నాగ సురేంద్ర రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ,యామవరపు అప్పారావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాదిరాజు శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బండి వెంకటరెడ్డి , బండి ఆంజనేయులు, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, దొడ్డపనేని కృష్ణయ్య,చల్లా అప్పిరెడ్డి ,గ్రామ పెద్దలు పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులు కల్పించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ రామిరెడ్డి డిమాండ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలోవ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం సంఘం అధ్యక్షుడు దుగ్గి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు రాకపోవడంతో వ్యవసాయ కూలీలకు రైతుల వద్ద పనులు లేకుండా పోయాయన్నారు. వ్యవసాయ కూలీలకు రైతుల వద్ద రోజువారి కూలి పనులు దొరకకపోవడంతో వారి కుటుంబ పోషణ భారంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూలీలకు పనులు దొరకని సమయంలో ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాల్సిన అధికారులు పని కావాలని అడిగితే పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి హామీ పథకంతో కూలీలకు పని భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలు పథకం పేర్లు మార్చి నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీల వలసలు లేకుండా ఎక్కడి వారికి అక్కడే పనులు కల్పించి వ్యవసాయ కూలీలను ఆదుకునే ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వం నేడు తూట్లు పొడుస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం కొనసాగింపు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షలాదిమంది నిరుపేద వ్యవసాయ కూలీల బతుకు భద్రతకు ప్రమాదమేర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా దోచిపెట్టె ప్రభుత్వాలు, పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ చట్టం ద్వారా పనులు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. వ్యవసాయ కూలి పనులు దొరకని సమయంలో తమకు పనులు కల్పించి ఆదుకోవాలని కూలీలు మొరపెట్టుకుంటున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం కింద కేవలం "ఫాం పాండ్ ( నీటి చెలిమలు )ల కింద మాత్రమే పని కల్పిస్తామనటం రాష్ట్ర ప్రభుత్వం పేదల నోట్లో మట్టి కొట్టడమేనని విమర్శించారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం కూలీలకు పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున అధికారులకు దరఖాస్తులు పెట్టించాలని పిలుపునిచ్చారు. కూలీలకు పని కల్పించేలా గ్రామపంచాయతీలలో పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలను సమీకరించి ఆందోళనలు చేపట్టి అధికారులపై ఒత్తిడి పెంచాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు షేక్ మైమద్, ఎడవల్లి సైదమ్మ, నెలపాటి జ్యోతి, అంగడాల వెంకటప్పయ్య, సంపటి నాగేశ్వరరావు, సామల మల్లికార్జునరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో పేకాట రాయుళ్ళు అరెస్ట్




**వేంసూరు సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి**
వేంసూరు మండలం బీమవరం గ్రామం ఊరు చివర ఖాళీ ప్రదేశములో గడిపర్తి హరిక్రిష్ణ బీమవరం అను అతను మరి యు కొంత మంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి లోన, బయట పేకాట ఆడుచున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై పల్లెల ప్రదీప్ వేంసూరు మరియు సిబ్బంది వెళ్ళి రైడ్ చేయగా పేకాట ఆడుచున్న వేల్పుల నవకుమార్ వేంసూరు, సత్యనారాయణ బీమవరం,గుదె వెంకటేశ్వరరావు బీమవరం,కేదారి నాగయ్య ఎన్టీఆర్ కాలనీ సత్తుపల్లి పట్టుబడినారు. పట్టుబడిన వారిని విచారించగా తోట మురళి క్రిష్ణ, బీమవరం సురేష్ తుంబూరు,జగన్నాదం రవి కాలనీ సత్తుపల్లి,దాసరి నాగరాజు ఎన్టీఆర్ కాలనీ సత్తుపల్లి,తోట శ్రీనివాసరావు వేంసూరు అనువారు పారిపోయినారని చెప్పినారు. పట్టుబడిన వారి వద్ద నుండి 52 పేక ముక్కలను,29,600 రూపాయల నగదును,1 మోటారు సైకిలను,5 సెల్ ఫోన్ లను స్వాదీన పర్చుకొని 10 మంది మీద కేసు నమోదు చేయనైనది అని తెలిపారు.

## ప్రజాపాల దినోత్సవ వేడుకలు

- ప్రజా భాగ్యస్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి
- ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం సర్పంచ్ ధీరావత్ అశోక రాణి




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి:** ప్రజల భాగ్య సమయంతో పారదర్శకంగా పాలన సాగిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయటమే ప్రజా పాలన దినోత్సవం స్ఫూర్తి అని మంగాపురం గ్రామ సర్పంచ్ దిరావత్ అశోక రాణి అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే నిజమైన ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవం 2026 ను పురస్కరించుకొని మంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం జాతీయ పతాకాన్ని సర్పంచ్ అశోక రాణి, ఉప సర్పంచ్ నాగరాజు తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే కేంద్ర బిందువుని, వారి అభిప్రాయాలు సూచనలు అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన, పారిశుద్ధ్యం నిర్వహణ తాగునీరు, విద్య వైద్యం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధాకృష్ణ, డాక్టర్ మాధవి, ఉమా, పలు ఆశా వర్కర్లు అంగన్వాడీ, టీచర్లు, మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**బోనకల్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ ఘనంగా పూలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ... తెలంగాణ విమోచన ఉద్యమ చరిత్రను, నాటి పోరాటాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల త్యాగాలను నేటి తరం విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు దేశ భక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులు పశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: డాక్టర్ రూప్ కుమార్



**కల్లూరు, సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని కొత్త ఎరబోయినపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 28 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. పశుసంవర్ధక శాఖ ఖమ్మం ఉపసంచాలకులు డాక్టర్ రూప్ కుమార్ మాట్లాడుతూ పశువులకు కృత్రిమ గర్భధారణ అనంతరం మూడో నెలలో గర్భ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మమత, గోపాలమిత్ర సూపర్వైజర్ టి. వెంకటేశ్వర్లు, కృష్ణప్రసాద్, బి. వెంకటేశ్వర్లు, అప్పారావు, కోటేశ్వరరావు, విజయ్ కుమార్, శివకృష్ణ, హనుమంతరావు, పి. వెంకటేశ్వర్లు, రమేష్, భాస్కర్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం అడిషనల్ డీసీపీ రామానుజం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సిటీ అర్మ్డ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## తండాలను పంచాయతీ గా చేసిన కెసిఆర్ మా దేవుడు

- కేసీర్ చిత్రపటానికి పాలాభిషేకం



**వేంసూరు సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి** గిరిజన, ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్ ) చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆదేశాలతో వేంసూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చౌడవరం తండాలో ఈ కార్యక్రమం చేపట్టారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం, గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం వంటి నిర్ణయాలను గుర్తు చేసుకుంటూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక పాలనకు, అభివృద్ధికి మార్గం సుగమమైందని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన చర్యలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేంసూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, దొడ్డా వెంకట కృష్ణారెడ్డి, ఖమ్మం జిల్లా జేఏసీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, లింగపాలెం సర్పంచ్ యర్రా రమేష్, మరోజు సురేష్, గాయం రాంబాబు, చౌడవరం ఉపసర్పంచ్ గొర్ల సత్యనారాయణరెడ్డి, చిన్ని కృష్ణ, రావూరి నాయుడు, చౌడవరం తండా మాజీ సర్పంచ్ మూడు రాందాసు, బొంతు రామారావు, మందపాటి రామిరెడ్డి, గుగులోతు రాము, మూడు గోపి, వరితే వెంకటేశు, మూడు శివ, రమేష్, మూడు తులసి, బుబీ లక్ష్మి, రజిని తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.